## ఘనంగా ప్రెషర్స్ డే




జ్యోతిప్రజ్వలన చేస్తున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలంలోని రావివెంకటాంపల్లి సమీపంలోని జె.సి దివాకర్‌రెడ్డి అగ్రికల్చర్ కళాశాలలో శనివారం ప్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రెషర్స్ డే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేయాలన్నారు. అగ్రికల్చర్ విద్యను అభ్యసిస్తున్న వారు రైతులకు ఉపయోగపడేవిధంగా నూతన పద్దతులను కనుగొనినతక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు వచ్చేలా నూతన ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. అగ్రికల్చర్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు వుందని భారతదేశంలో దాదాపు 60 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. రైతులకు ఉపయోగపడేలా మంచి కార్యక్రమాలను చేయాలని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ఆంజనేయులు

**పెద్దవడుగూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా వుండాలని ఎస్ఐ ఆంజనేయులు తెలియచేశారు. శనివారం మండలంలోని లక్షుంపల్లి జెడ్‌పిహెచ్ స్కూల్ విద్యార్థులతో ఎస్ఐ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మత్తుపదార్థాల వల్ల కలుగు నష్టాలతో పాటు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు మత్తుపదార్థాలకు అలవాటు పడితే మంచి బంగారు భవిష్యత్తు నాశనమవుతుందన్నారు. కావునా విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా వుంటూ బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అలాగే సోషల్ మీడియా వాడకం వల్ల నష్టాలను వివరించారు. విద్యార్థులు ఒత్తిడిని జయించి పరీక్షలకు సన్నద్ధం అయ్యే విధంగా ఎస్ఐ వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బలిజ కళ్యాణమండపంలో అభివృద్ధి పనులు



కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ బలిజ కళ్యాణమండపంలో దాదాపు 18 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు బలిజ సంఘం అధ్యక్షులు మాసూలు ప్రసాద్ పేర్కొన్నారు. కళ్యాణ పండపంలోని శ్రీశివకామేశ్వరి శ్రీసీతారాముల ఆలయం ఆవరణలో శనివారం బలిజ సంఘం కార్యవర్గ సమావేశాన్ని బలిజ సంఘం అధ్యక్షులు మాసూలు ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. కళ్యాణమండపానికి చుట్టూ ప్రహరీగోడ శిథిలమైనందున జంతువులు, అసాంఘికశక్తులు కళ్యాణమండపం ఆవరణలోకి ప్రవేశించి అపరిశుభ్రతకు పాల్పడుతుండడంతో వివాహాది శుభకార్యాలు చేసుకునేందుకు వచ్చే వారు ఇది చూసి విముఖత చూపుతుండడంతో కళ్యాణమండపం ప్రహరీగోడను వెంటనే నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులందరూ కలిసి రీఫండబుల్ డొనేషన్ల కింద ఒక సంవత్సరం లోపు ఎంత మొత్తాన్ని కళ్యాణమండపానికి ఇస్తారో అంత మొత్తాన్ని సంవత్సరంలోపు తిరిగి ఇచ్చే విధంగా తీర్మానించారు. ఇందులో భాగంగా మాసూలు ప్రసాద్, మల్లేష్, వెంకటప్రసాద్, విశ్వనాథ్, జయశేఖర్, ప్రసాద్, విజయ్‌కుమార్ 2 లక్షల చొప్పున, రామాంజనేయులు, కృష్ణయ్య, సుబ్రమణ్యం, రాజా 50 వేలు చొప్పున, హరినాథ్, గాజుల పుల్లయ్య, జయకృష్ణ, మాసూలు రవి, రాంబాబు, సాయిసృజన 25 వేలు చొప్పున రీఫండబుల్ ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. వారందరి సహకారంతో ప్రహరీగోడ నిర్మించి సంవత్సరంలోపు మొత్తాలను వారికి చెల్లిస్తామని బలిజ సంఘం అధ్యక్షులు మాసూలు ప్రసాద్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దద్దం సుబ్బరాయుడు, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతులను పరిశీలించిన సిఎంఒ



శిక్షణా తరగతులను పరిశీలిస్తున్న దృశ్యం

**యాడికి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి-2 సీతారామాంజనేయులు ఆధ్వర్యంలో శనివారం జరుగుతున్న విద్యాంజలి 2.0 ఒక రోజు ఓరియెంటేషన్ శిక్షణా తరగతులను సర్వశిక్షా అభియాన్ అనంతపురం కమ్యూనిటీ మొబలైజర్ (సిఎంఒ) చంద్రశేఖర్‌నాయుడు పరిశీలించారు. అనంతరం శిక్షణా తరగతులకు హాజరైన ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యంగా చేపడుతున్న విద్యాంజలి 2.0 కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు, పూర్వ విద్యార్థులు భాగస్వామిగా వారి గ్రామంలోని ప్రభుత్వపాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేసి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాధికారి-2 సీతారామాంజనేయులు, సిఎంఒ చంద్రశేఖర్ నాయుడు, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహం

**శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత సంవత్సరం నిర్వహించిన పరీక్షలలో ప్రతిభ కనబర్చి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శనివారం కీ.శే.మిరియాల వెంకటరామయ్య శెట్టి జ్ఞాపకార్థం వారి కుమారుడు మిరియాల వేణుమాదవ్, 10 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 8వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కవిత మాట్లాడుతూ.. భవిష్యత్తులో కూడా విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చాలని ఆమె తెలిపారు. జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న మిరియాల వేణుమాదవ్‌కి కాలేజీ సిబ్బంది తరుపున విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేబుల్‌వైర్ దొంగతనాల నివారణకు ప్రత్యేక టీములు ఏర్పాటు

**పుట్లూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

పుట్లూరు మండలంలో మోటర్ కేబుల్‌వైర్ దొంగతనాల నివారణకు ప్రత్యేక టీములను ఏర్పాటు చేస్తున్నట్లు సిఐ సత్యబాబు, ఎస్ఐ సురేంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పుట్లూరు మండలంలోని ఓబులాపురం, నూరేపల్లి, దోసలేడు, కడవకల్లు, సంజీవపురం, మడ్డిపల్లి, మదుగుపల్లి, అరకటివేముల, ఏ.కొండాపురం తదితర గ్రామాల్లో ఈ మధ్యకాలంలో తరుచుగా మోటర్ కేబుల్‌వైర్ దొంగతనాలు జరుగుతున్నాయని వాటి నివారణ కొరకు జిల్లా ఎస్‌పి జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా స్పెషల్ టీం సిసిఎస్, పుట్లూరు సర్కిల్ సిఐ, సిబ్బంది గ్రామాల్లో యువకులను వేర్వేరు టీములుగా ఏర్పాటు చేసి దొంగతనం చేస్తున్న వ్యక్తులను పట్టుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అరటి పంట సాగుచేస్తున్న రైతులు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇప్పటికే కొంత మంది రైతులు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు అయితే గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని పంటల వద్ద రైతులు అప్రమత్తంగా వుండేలా అవగాహన కల్పించడం జరిగిందని సిఐ తెలియచేశారు.

## పద్మశాలీయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సింగరి లక్ష్మినారాయణ

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ పద్మశాలీయ సంఘం రాష్ట్ర నూతన కమిటీ నాయామకం జరిగింది. ఇందులో భాగంగా రాయలసీమ నుంచి సింగరి లక్ష్మినారాయణను పద్మశాలీయ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన తనకు భాద్యత కల్పించిన రాష్ట్ర పద్మశాలీయ సంఘం అధ్యక్షులు జాగరపు శ్రీనివాసులుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్ఎంపి క్లీనిక్‌ల తనిఖీ

**అమడగూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



తనిఖీ చేస్తున్న దృశ్యం

అమడగూరు మండలంలోని ఆర్ఎంపి క్లినిక్‌లను శనివారం మండల వైద్యాధికారి డాక్టర్ అపర్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, ఎలాంటి ఇంజక్షన్లు వేయరాదన్నారు. అలాగే బాటిల్స్ పెట్టకూడదన్నారు. అందరికీ తప్పనిసరిగా క్లినిక్ లైసెన్సులు ఉండాలని, లేనియెడల రెన్యువల్ చేసుకోవాలన్నారు. తప్పనిసరిగా చికిత్స నిమిత్తం ఫస్ట్ ఎయిడ్ జరపాలని సూచించారు. ఆర్ఎంపి డాక్టర్లకు అందించిన నోటీసుల ప్రకారం మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని వైద్యాధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహాశీల్దార్ రామనాథరెడ్డి, ఎస్ఐ గోపాలకృష్ణ, మండల వైద్య సిబ్బంది కార్తీక్‌రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## చౌకధాన్యం డిపోలను తనిఖీ చేసిన సెంట్రల్ టీం

**తనకల్లు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



లబ్దిదారులను ఆరా తీస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ముత్యాలవాండ్లపల్లి, మారప్పరివాండ్లపల్లి గ్రామాల్లోని చౌకధాన్యపు డిపోలను ఏఎంఎస్ సెంట్రల్ టీమ్ శనివారం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం నుండి పంపిణీ చేస్తున్న నిత్యావసర వస్తువులు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని సెంట్రల్ టీం ఆరా తీశారు. బియ్యం కార్డుదారులకు కొలతలు సక్రమంగా వేయాలని డబ్బాలు పెట్టి తూకాలు వేయకూడదన్నారు. వేసిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్డుదారులకు సరుకులు పంపిణీ చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండల డిప్యూటీ తహాశీల్దార్ మల్లికార్జున, సెంట్రల్ టీం వారు పాల్గొన్నారు.

## పాలపాటి దిన్నె ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**నల్లచెరువు ఫిబ్రవరి:7 ప్రభాతవార్త**



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

మండల పరిధిలోని ప్రసిద్ధి గాంచిన శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో నరసింహారాజు, ఆలయ ప్రధాన అర్చకులు ఆంజనేయులు దాస్, రెడ్డప్ప దాస్, ధనుంజయ దాస్, పూజలు నిర్వహిస్తున్నారు ఉదయా నంతరం స్వామివారికి మంగళ స్నానాలు గంధం కుంకుమ పాలాభిషేకం తమలపాకులతో అర్చన వివిధ రకాల నైవేద్యా లతో ప్రత్యేక పుష్పాలతో స్వామివారిని అలంకరించి. భక్తులకు దర్శనమిచ్చారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు

## చిత్రలేఖనంతో విద్యార్థులలో సృజనాత్మకతను మెరుగు అవుతుంది



విద్యార్థులకు చిత్రలేఖనం పై అవగాహన కల్పిస్తున్న విజయ్ కుమార్

**అనంతపురం వైద్యం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

శ్రీకళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు మరియు ఎస్.వి.ఆర్ ఫౌండేషన్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని అయిన జి. ఉమదేవి ఆధ్వర్యంలో "విద్యార్థులకు మాస్టర్ కత్తివిజయ్ కుమర్ గారి237 చిత్రలేఖనం పై శిక్షణ కారక్రమం ఎస్.వి.ఆర్ పాండేషన్ పాఠశాలతో నిర్వహించారు. ఈ సంధర్బంగాప్రధానోపాధ్యాయిని కుముదిని . మాట్లాడుతూ తూ ఒకటవ తరగతి నుంచి విదార్థులలోక కళల పట్లు జిజ్ఞాస కలిగించి వృత్యము, సంగీతము, చిత్రలేఖనము మొదలగు కళలను నిర్పించడం ద్వారా వారిలో దాగిఉన్న ప్రతిభాపాటవాలను వెలికితీయవచ్చు, నని తెలియజేశారు. కత్తివిజయకుమార్ విద్యార్థులకు సులభంగా అర్థమయే విధంగా ఏ, బి, సి, ది లతో బొమ్మలు ఎలా వేయవచ్చునో చక్కగా నేర్పించి వాటికి రంగులద్దడం కూడా నేర్పించారు. విద్యార్థులు కృతజ్ఞతతో కత్తి విజయ్ కుమార్ కు హెల్మెట్ లేకుండా వచ్చారని గమనించి వారికి హెల్మెట్టున్ను బహుకరించారు.

## కదిరి ఆర్టిసి డిపోను తనిఖీ చేసిన జోన్-4 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాఘవకుమార్



ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎన్ఎంయు నాయకులు

**కదిరి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

స్థానిక ఆర్టిసి డిపోను జోన్-4 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్‌టిపి రాఘవ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్‌స్టేషన్, డిపో గ్యారేజ్‌ను సందర్శించి ప్రయాణికుల సౌకర్యార్థం కోసం మరుగుదొడ్లు, బస్ స్టేషన్, పరిసరాలు, మరుగుదొడ్లు మరింత శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బస్‌స్టేషన్‌లో పులివెదుల, పుట్టపర్తి బస్సులు ఆగుతున్న చోట ప్రయాణికుల సౌకర్యార్థం షెడ్లు వేయాలని సూచించారు. గ్యారేజ్‌లో అన్ని సెక్షన్లను శుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య పరంగా ఉండాలని సిబ్బందికి తెలిపారు. సివిల్ ఇంజినీరింగ్ వారికి పలు చోట్ల మరమ్మత్తు చేయాలన్నారు. ఆయన వెంట జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూధన్, సివిల్ ఇంజినీర్ డిఇ సురేందర్, ఏఈ రాంబాబులు పాల్గొనగా, డిపో మేనేజర్ రామకృష్ణ, ట్రాఫిక్ ఇన్‌చార్జ్ పెద్దన్నలు సైతం పాల్గొన్నారు.

## ప్రధమ చికిత్స కేంద్రాలు తనిఖీ

**నల్లచెరువు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

నల్లచెరువు పంచాయతీలో ఉన్నటువంటి ప్రధమ చికిత్స కేంద్రాలను మందుల షాపులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం తాహసిల్దార్ రవి నాయక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అలేఖ్య పోలీస్ సిబ్బంది కలిసి తనిఖీ చేశారు ఇందులో ఆర్ఎంపీ డాక్టర్లు ఉపయోగిస్తున్న ఇంజక్షన్లు మరియు వారికున్నటువంటి సర్టిఫికెట్లను మండలంలో ఉన్నటువంటి ఆర్.ఎం.పి వైద్యులు చేస్తున్న పనితీరును తనిఖీ చేస్తున్నట్లు డాక్టర్ అలేఖ్య తెలిపారు ఈ తనిఖీ లలో డాక్టర్ అలేఖ్య మాట్లాడుతూ ఆర్.ఎం.పి వైద్యులు సర్టిఫికెట్లు లేకుండా వైద్యం చేయడం నేరమన్నారు వారి దగ్గర ఉన్నటువంటి వివిధ సర్టిఫికెట్లను పరిశీలించామని ప్రభుత్వం నుండి సర్టిపై అయినా సర్టిఫికెట్లు ఒక్కరి దగ్గర కూడా లేవని యూనియన్ సర్టిఫికెట్లు ఉన్నాయని వచ్చిన పేషెంట్లకు ఇంజక్షన్లు యాంటీబయాటిక్ మాత్రలు ఇవ్వకూడదని ఎవరైతే రోగోలు సందర్శిస్తారు ప్రభుత్వాసుపత్రికి సందర్శించాలని వివిధ రకాల జబ్బులకులో అందుబాటులో మంచి నాణ్యమైన వైద్యమును అందిస్తున్నామని తెలిపారు.



ప్రథమ చికిత్స కేంద్రంలో పరిశీలిస్తున్న వైద్యాధికారి

## ఆర్ఎంపీలు పరిదికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



తనిఖీలు నిర్వహిస్తున్న డాక్టర్, తహశీల్దార్

ఆర్ఎంపీ వైద్యులు పరిదికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి ఆర్ఎంపీలకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్, వైద్యాధికారి డాక్టర్ భాను ప్రకాష్, డాక్టర్ కమల్ రోహిత్, సిబ ందితో కలసి శనివారం మండల కేంద్రం, కొండకమర్లలో ఆర్ఎంపీ క్లీనిక్‌లలో తనిఖీలు నిర్వహించారు. అర్హత పత్రాలు పరిశీలించి, సరైన అర్హతలేని ఆర్ఎంపీలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ భానుప్రకాష్, డాక్టర్ కమల్ రోహిత్‌లు మాట్లాడుతూ ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్సలకే పరిమితం అన్నారు. అర్హతకు మించి వైద్యం చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. తనిఖీలకు వస్తున్న సమాచారం తెలుసుకుని కొందరు ఆర్ఎంపీలు ఉడాయించారని వారి వివరాలు, అర్హతలు లేని వారి వివరాలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళతామన్నారు. తనిఖీల్లో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

### 17 మంది అరెస్టు రూ 86,550 స్వాధీనం

**ముదిగుబ్బ ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

ముదిగుబ్బ మండల కేంద్రంలోని కదిరిఅనంతపూర్ జాతీయ రహదారి పక్కన ఉన్న ఒక పాతబడ్డమూసివేసినఇంటిలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ ముదిగుబ్బ అర్బన్ సిఐ శివరాముడు తమ సిబ్బందితో మెరుపు దాడి చేసి 17 మందిని అరెస్టు చేసి 86. 550 రూపాయలు స్వాధీనంచేసుకొనిముద్దాయిలను అరెస్టు చేసినట్లు సీఐ శివరాముడు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా పేకాట కోడిపందాలు మట్కా వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అంతేకాకుండా గతంలో కొందరిపై పేకాట కేసులు నమోదయ్యాయని వారిని ప్రత్యేకంగా గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ధర్మం డిఎస్పి ఆదేశాలు జారీ చేశారుఫోటో రైట్ అప్ వన్ణ. పేకాట రాయల్ను అరెస్టు చూపిస్తున్న సిఐ శివరాములు

## ఆంధ్రప్రదేశ్ పద్మశాలి ఉపాధ్యక్షులుగా జక్కా లక్ష్మీనారాయణ

**నల్లచెరువు ఫిబ్రవరి:7 ప్రభాత వార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి అధ్యక్షులు జగ్గారపు శ్రీనివాసు ఆదేశాల మేరకు నిన్నటి దినం మంగళగిరి లో మన రాష్ట్రంలో ఉన్నటువంటి పద్మశాలి సంఘం సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు అందరూ పాల్గొని సమావేశం కు హాజరయ్యారు ఈ సమావేశంలో నూతన కమిటీ నియామకాల ను రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలి సంఘం సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులు జగ్గారపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగి నియామక పత్రాలను అందజేశారు, అదేవిధంగా నల్లచెరువు మండలానికి చెందిన జక్కా లక్ష్మీనారాయణ కు రాష్ట్ర పద్మశాలి ఉపాధ్యక్షులుగా నియామక పత్రం ను అందజేశారు. అనంతరం నల్లచెరువు మండలంలో ఉన్నటువంటి పద్మశాలి కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా జక్కా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నాకు ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం తరపున జగ్గారపు శ్రీనివాసరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పద్మశాలి కుటుంబ సభ్యులకు కోసం నిరంతరం కృషి చేస్తూ ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

## చౌడేశ్వరిదేవిని దర్శించుకున్న రమేష్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

కర్నూల్ జిల్లా కనకాద్రిపల్లిలో శనివారం నిర్వహించిన శ్రీచౌడేశ్వరిదేవి వార్షికోత్సవ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న రమేష్‌రెడ్డి

## ఆకుతోటపల్లిలో మినీ హెల్త్ సెంటర్ నిర్మించాలి

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

మినీ హెల్త్ సెంటర్‌ను ఓడిసి-2 సచివాలయ పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో నిర్మించాలని గ్రామస్తులు శనివారం తహశీల్దార్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. మినీ హెల్త్ సెంటర్ స్థానిక చెరువు వంక సమీపంలో నిర్మించేందుకు అధికారులు యత్నిస్తున్నట్లు తెలిసిందని ఇక్కడ ఎంత మాత్రం ప్రజలకు ఉపయోగకరంగా ఉండదని, మార్కెట్ యార్డ్ డైరక్టర్ నిజాం, టిడిపి నాయకులు యనమందల చంద్రశేఖర్, కుమార్ రాయల్, ఎస్సీ సెల్ నరసింహులుతో పాటు గ్రామస్తులు తహశీల్దార్‌కు వివరించారు. ఆకుతోటపల్లి గ్రామంలో నిర్మిస్తే సమీప గ్రామ ప్రజలకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు.

## టిడీపీ పార్టీ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కమలమ్మ

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



మంత్రి నారా లోకేష్‌ను కలిసిన కమలమ్మ

విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో తాడిపత్రి పట్టణానికి చెందిన మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌తో పాటు హోంమంత్రి వంగళపూడి అనిత, తెలుగుదేశం పార్టీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడు పూల నాగరాజును ప్రత్యేకంగా కలిశారు.

## అశ్వత్థంలో మాఘమాసం పూజలు

**పెద్దపప్పూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన అశ్వత్థంలో శనివారం మాఘమాసం పూజలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీఅశ్వత్థనారాయణస్వామికి అర్చకులు పంచామృతాభిషేకాలు అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అలాగే శ్రీచక్రభీమలింగేశ్వరునికి అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గుర్రప్ప, అరుణ్ పాల్గొన్నారు.

## గుమ్మేపల్లిలో నూతనతాగునీటి పైప్ లైన్ నిర్మాణం



నూతన తాగునీటి పైప్‌లైన్ నిర్మాణం చేపడుతున్న దృశ్యం

**శింగనమల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో తాగునీరుపైప్ లైన్ డ్యామేజ్ కావడం నీటికి ఇబ్బంది ఏర్పడటంతో గ్రామసర్పంచ్ దేగల లలితమ్మ పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి సమస్యను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మండల పరిషత్ నుంచి 5 లక్షల రూపాయలు మంజూరు చేయించడంతో శనివారం పనులను శనివారం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు కొత్త పైపులైన్ కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కొత్త పైపులైన్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీకి గుమ్మేపల్లి పంచాయతీ గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో దేగల శ్రీనివాసులు లక్ష్మయ్య ఆదిరెడ్డి బోయ ఆదినారాయణ ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున నాగభూషణాచారి ఓబయ్య వడ్డే శివ రోశయ్య కురువ ప్రకాష్ మంగళ శ్రీరాములు. దేగల హరీష్ దేగల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగనాథునికి పంచామృతాభిషేకాలు

**తాడిపత్రిరూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



మాఘమాసం మూడవ శనివారం పురస్కరించుకుని తాడిపత్రి మండలం ఆలూరు కోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఉదయం అర్చకులు సుబ్బారావు, రంగ నాథశర్మ, ఇంద్రకుమార్‌శర్మలు అభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన ఆంజనేయ స్వామి, శ్రీశిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరి పారు. పెద్దఎత్తున భక్తులు ఆలూరుకోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమే తుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించు కున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ ఛైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## నేడు అచ్చామియా సాబ్ ఉరుసు గంధం పూజలు

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**



మండలంలోని చింతమానుపల్లి పంచాయితీ అచ్చామియా పల్లి గ్రామంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న అచ్చామియా సాబ్ ఉరుసు మహోత్సవంలో భాగంగా నేడు(ఆదివారం) రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరక్టర్ జౌళి అల్లాబకష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గంధం పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కొండకమర్లలోని అల్లాబకష్ నివాసం నుంచి దర్గాకు ఒంటె, గుర్రంపై గంధాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రత్యేక వాయిద్యాలతో అచ్చామియాపల్లిలోని దర్గా వద్దకు తీసుకువెళుతామన్నారు. అచ్చామియా సాబ్ ఉరుసు ఉత్సవంలో 9న ఉరుసు, ఖవ్వాలి కార్యక్రమాలు నిర్వహిస్తారు. చింతమానుపల్లికి చెందిన ఇండ్లూరి మహేష్ నాయుడు సౌజన్యంతో ఆర్కెస్ట్రా ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఉరుసు నిర్వాహకులు సయ్యద్ అబ్దుల్ హసన్ చిష్టి అచ్చామియా సాబ్ తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా అచ్చామియా సాబ్ ఉరుసును ఇక్కడి ప్రజలు జరుపుకుంటారు.

## పెన్నహోబిళంలో వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

### - భక్తులు, పర్యాటకులతో కిటకిటలాడిన క్షేత్రం

ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



లక్ష్మీనరసింహస్వామి పల్లకీ ఉత్సవం దృశ్యం

జిల్లాలో ప్రసిద్ధ చెందిన ఉరవకొండ మండలం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మాఘమాసం షష్టి శనివారం సాయంత్రం లక్ష్మీనరసింహస్వామి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.యన్.తిరుమలరెడ్డి పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువు దీర్చి,గా ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆర్.ఎం.పి క్లినిక్లుపై ఆకస్మిక తనిఖీలు - క్లినిక్ సీజ్....

చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గ చెన్నే కొత్తపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఆర్.ఎం.పి క్లినిక్లపై శనివారం జేపీసీ బృందం అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ ఆకస్మిక దాడులలో డాక్టర్ రవి నాయక్తో పాటు, చెన్నేకొత్తపల్లి, తహసీల్దారు ఎంపీడీవో, ఎస్సైలతో కూడిన బృందం స్థానికంగా ఉన్న మూడు క్లినిక్కులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీలు క్లినిక్లలో సెలైన్ బాటిల్స్ ఇంజక్షన్స్ స్టెరాయిడ్ వాడుతు రోగులకు వైద్య చికిత్సలు చేస్తుండ టాన్ని గుర్తించారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీలు ఇలా చేయటం తప్పు అని వారిని మందలిస్తూ క్లినిక్లను సీజ్ చేయడం జరిగిందని గెట్ వైద్యాధికారి రవి నాయక్ తెలిపారు, ఈ విషయాన్ని గుర్తించిన మిగిలిన ఆర్ఎంపీలు క్లినిక్లు మూత వేసుకొని వెళ్లిపోయారని అన్నారు. వాటిపై కూడా త్వరలో చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

రామగిరి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



సిసిరోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న టిడిపి నాయకులు

మండలంలోని ప్రసిద్ధి చెందిన ప్రతిభ కొండ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద రూ.25 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి టిడిపి నాయకులు శనివారం భూమి పూజ చేశారు. అదే విధంగా పిఆర్ కొట్టాలలో కూడా రూ.48 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సోదరుడు ధర్మవరపు మురళీ స్థానిక టిడిపి నేలతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయ ప్రాంగణమంతా సిసిరోడ్డుతో తయారైందని, అదే విధంగా గ్రామంలో కూడా సిసిరోడ్లతో గ్రామమంతా చాలా చోట్ల రోడ్లన్నీ సిసి రోడ్లతో నిండిపోయాయని వారు తెలిపారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సహకారంతో గ్రామాల అభివృద్ధి వేగంగా జరుగుతోందని, దీంతో ఆమెకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సంపత్, మార్కెట్ యార్డు డైరెక్టర్ పోతన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యాంజలిపై శిక్షణ తరగతులు

అగళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విద్యాంజలి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని కోర్స్ డైరెక్టర్, ఎంఈఓజి.చంద్రశేఖర్నాయుడు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి సిబ్బందికి రీసోర్స్ పర్సన్ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ఎంఈఓ-1 కృష్ణమూర్తిరాజు ప్రార్థనతో సమావేశం ప్రారంభించగా, ఎంఈఓ-2 చంద్రశేఖర్నాయుడు విద్యాంజలి కార్యక్రమం 7 దశలలో జరుగుతుంది అన్నారు. ఆర్పి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మస్తాన్ఖాన్ విద్యాంజలి ప్రాముఖ్యత వివరించారు. ఇరిగేపల్లి మోడల్ ప్రైమరీ స్కూల్ నగేష్, అగళి జడ్పిహెచ్ఎస్ ఎస్ఎ షబ్బీర్, విద్యాంజలి పోర్టల్ లాగిన్ గురించి వివరించారు. మధ్యాహ్నం భోజనం అనంతరం 2 పిఎం నుంచి 4 పిఎం వరకు విద్యాంజలి పోర్టల్లో రిజిస్ట్రేషన్ ఎలా చేయాలి వివరించారు. 4:30 గంటల వరకు జాతీయ గీతాలాపనతో సమావేశం ముగించారు. ఈ సమావేశంలో ఆర్డిటి ఓబులేసు ఆర్పిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు 45 మంది హెచ్ఎంలు, సిఆర్పిలు నలుగురు పాల్గొన్నారు.

## కరాటేలో ప్రతిభకనబరచిన విద్యార్థులకు మంత్రి అభినందనలు



కరాటే పోటీలలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులను అభినందిస్తున్న మంత్రి సత్యకుమార్యాదవ్

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

జాతీయస్థాయి పథకాలు సాధించిన క్రీడాకారులను రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్యాదవ్ ఎన్డీఏకార్యాలయంలో శుక్రవారం అభినందించారు. 202526 అకడమిక్ సంవత్సరంలో ఎస్ జీఎఫ్ స్కూల్ గేమ్స్ జూడో, ఖురాన్, కరాటేలలో పథకాలు సాధించిన క్రీడాకారులుగవ్వల యువసంధ్య, కొండ అర్చన, వనం సింధు,సాకే దాక్షాయునిలను మంత్రిసత్యకుమార్యాదవ్ అభినందించి భవిష్యత్తులో కరాటేలో రాణించి ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తూ అలాగే క్రీడలతో పాటు చదువులో కూడా మంచి ప్రతిభ కనబరచి మీబంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొని మరెన్నో విజయాలుసాదించి మన రాష్ట్రానికి, ధర్మవరంకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ప్రతిభ కనబరచిన క్రీడాకారులను తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని మంత్రి పేర్కొన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష కొరకు నోటిఫికేషన్

బత్తలపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష కొరకు నోటిఫికేషన్. వెలువడినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి తెలిపారు. శనివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తమ పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష కొరకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. 04022026 నుంచి 04032026 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఐదవ తరగతికి 12042026వ తేదీన ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించాలన్నారు.

## నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు

బత్తలపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



నేత్రాలను అందజేస్తున్న రామ లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు



రామలక్ష్మమ్మ (ఫైల్ఫోటో)

మృతి చెందిన వృద్ధురాలు పల్లపోతుల రామలక్ష్మమ్మ తన నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపి పునర్జన్మ కల్పించి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన బత్తలపల్లి ఓసీ కాలనీకి చెందిన పల్లపోతుల రామలక్ష్మమ్మ(78) శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ధర్మవరం పట్టణంలోని విశ్వదీప సేవా సంఘం సభ్యులు ఆమెకుటుంబ సభ్యులనుకలిసి నేత్రదానంపై అవగాహన కల్పించారు. ఆమె కుమారుడు గణేష్ (గణేష సిమెంట్ బ్రిక్స్), కోడలు శ్రీలక్ష్మి, మనువరాళ్లు సుస్మిత, దీక్షిత, కుమార్తె సుగుణమ్మ. అల్లుడు కృష్ణప్ప, స్టోర్ ప్రకాష్, పి.గోపాలు అంగీకారంతో అనంతపురం రెడ్ క్రాస్ డిప్యై కుళ్లాయప్ప, కంటిరెట్రావైల్ సెంటర్ఆధ్వర్యంలో టెక్నీషన్ జి. రాఘవేంద్ర రామలక్ష్మమ్మ కంటి కార్నియా సేకరించారు. నేత్రదానానికి సహకరించిన దాత కుటుంబ సభ్యులకు విశ్వదీప సేవా సంఘం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సేవాసంఘం ఫౌండర్ కోల్లమొరం చంద్రశేఖరెడ్డి మాట్లాడుతూ నేత్రదానంపై ప్రజలు ఎలాంటిఅపోహలు చెందకుండా నేత్రదానంచేయాలన్నారు. మరణించిన మనిషి మనమధ్యలేకపోయినా వారి నేత్రాలు జీవించి ఉంటాయన్నారు. రామలక్ష్మమ్మ నేత్రాలతో మరోఇద్దరికి నేత్రాలుఏర్పాటు చేయవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు గాజులసురేష్, కార్యదర్శిరఘు, టి.చంద్రశేఖరెడ్డి, దనుంజయ, సేవా. సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ వారిని సర్వేకు నియమించకండి



తెలుగు యువత కార్యదర్శి దృశ్యం

అమరాపురం ఫిబ్రవరి8 ప్రభాతవార్త

అమరాపురం మండల రైతులు తరఫున జిల్లా కలెక్టర్ కి నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శి తమ్మడేపల్లి హనుమంతరాయ ప్రత్యేకంగా విన్నపాన్ని చేస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా విద్యుత్ డిపార్ట్మెంట్ వాళ్లను జనాభ సర్వే చేయడానికి నియమించారు. కానీ ముఖ్యంగా మాప్రాంతంలో వక్క తోటలు, దానిమ్మ తోటలో అంతర పంటలు ఎక్కువగా ఉండడం వలన వర్షాభావం తక్కువగా ఉండటం వలన బోరులో ఉండే నీళ్ల తక్కువ పోవడం వలన తీవ్ర ఇబ్బంది పడుతున్నాము. అలాగే విద్యుత్ సమస్య చాలా ఉంది కాబట్టి దయచేసి మా బాధలను అర్థం చేసుకొని పెద్ద మనసు చేసుకొని విద్యుత్ డిపార్ట్మెంట్ వారికి సంబంధించిన వాళ్ళని జనాభా సర్వే చేయడానికి తీసుకోవద్దని ఆయన పేర్కొన్నారు. ఎలక్ట్రికల్ శాఖకు సంబంధించిన వాళ్లను రైతులకు అండగా నిలవాలని ఈ సమస్య కు పరిష్కారం చూపుతారని ఆయన వివరించారు.

## ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి 2.0 శిక్షణ

వజ్రకరూరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



కార్యక్రమం ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎంఈఓ2 తిమ్మప్ప

మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి 2.0 కార్యక్రమం పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈఓ 2 తిమ్మప్ప ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి వివరిస్తూ.... ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి దాతల ద్వారా వారి భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు విద్యా సంబంధిత సేవలు అందించడం జరుగుతుందన్నారు. పాఠశాలకు అవసరమైనసేవలను స్వచ్ఛందంగా వాలంటీర్లు, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులు, పూర్వ విద్యార్థులు, పారిశ్రామిక వేత్తల ద్వారా విద్యాంజలి 2.0 పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేయించి అవసరమైన పాఠశాలలకు సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఈ పోర్టల్ ద్వారా అవసరమైన పాఠశాలకు ఆన్లైన్ ద్వారానే వారి సేవలను పాఠశాలలకు సేవా రూపంలో గానీ, వస్తు రూపంలో గానీ సహాయ సహకారాలు అందించి పాఠశాలల సంపూర్ణ అభివృద్ధికి తోడ్పడడం జరుగుతుందన్నారు. హెచ్ఎంలు ఈ పథకం గురించి పూర్తిగా అవగాహన కలిగి ఉండడమే గాక ఇతరులకు అవగాహన కలిగించాలని సూచించారు.

## వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సోమందేపల్లి వేణుగోపాల్

సోమందేపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



కుల సంఘ పెద్దలతో నియమాక పత్రాన్ని అందుకుంటున్న నూతన వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేణుగోపాల్

మండల కేంద్రంలోని స్థానిక మేజర్ పంచాయతీ వైస్ సర్పంచ్ వేణు గోపాల్ మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతపురంలో జరిగిన సమావేశంలో అందరి ఐకమత్యంతో యువత ఉప సర్పంచ్ గా ఆయన చేసిన సేవా కార్యక్రమాలు గుర్తించుకొని కుల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతారన రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం తనయుడు వేణుగోపాల్ ఎన్నుకోవడం చాలా సంతోషదాయకంగా ఉందని పలువురు మహర్షి వాల్మీకి కులస్తులు అభినందనలు తెలియజేశారు తమపై ఎంతో నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు తమవంతుగా కుల అభివృద్ధికి అన్ని రకాలుగా సంఘం ఎదుగుదలకు వాల్మీకి హక్కుల సాధన కోసం సంక్షేమానికి కృషి చేస్తానని వివరించారు.

## కట్టెతో వ్యక్తి పై దాడి

**రోళ్ల ఫిబ్రవరి7 ప్రభాతవార్త :** రోళ్ల మండలం ఎం.రాయాపురం గ్రామంలో శనివారం సాయంత్రం యదార్థ ఘటన చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన ప్రసన్నకుమార్ (40)ను అదే గ్రామానికి చెందిన నాగరాజు కట్టెతో తల పై విచక్షణ రహితంగా కట్టెతో కొట్టడంతో ప్రసన్నకుమార్ అధిక రక్తస్రావం జరిగి కుప్పకూలీ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకొంది. స్థానికుల సమాచారం మేరకు విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలాన్ని పరుశీలించి..దాడి చేయడానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడు నాగరాజప్పను కర్ణాటక సరిహద్దులో ఎస్ఐ గౌతమి అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.నిందితుడు నాగరాజు దాడి చేయడానికి గల కారణాలు పోలీసుల దర్యాప్తు లో తేలాల్సి ఉంది.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు నెరవేరిన 100 గ్రాస్ శాలరీ

### కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన ఏపి పిఎమ్ సేవానాయకులు

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త



సతీష్ కుమార్ యాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వర్తిస్తున్నటువంటి 1560 మంది కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్లకు100 గ్రాస్ శాలరీ అమలు చేయడం జరిగింది. శనివారం స్థానిక డిఎం హెచ్ ఓ కార్యాలయం ఆవరణంలో ఏపి పిఎమ్ సేవా, ఏ పి కో సేవా ఆధ్వర్యంలో కాంట్రాక్టు, రెగ్యులర్ అయిన ఉద్యోగులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పుట్టపర్తి శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏపి పి ఎమ్ సేవా,ఏపి కో సేవా రాష్ట్ర అధ్యక్షులు లంకా మనికాంత్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 2023సెప్టెంబర్లో ఆరోగ్యశాఖలోని కాంట్రాక్ట్ ఉద్యోగులకు 100 గ్రాస్ శాలరీ జారీ చేస్తూ జీవో నెంబర్ 167 ఇవ్వడం జరిగింది. అయితే అప్పట్లో అమలుకునోచుకోలేదు. కూటమిప్రభుత్వం వచ్చిన అనంతరం అప్పుడు అమలుకు నోచుకోని నూరుశాతం గ్రాస్శాలరీని అమలు చేయాలని వైద్య ఆరోగ్యశాఖమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అమలుకు నోచుకోని 100గ్రాస్ శాలరీని 2023సెప్టెంబర్ నుండి అమలు చేస్తున్నట్లు జనవరి 2026న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం జరిగింది. ఈ ఉత్తర్వులతో వైద్య ఆరోగ్య శాఖలోని హెల్త్ అసిస్టెంట్లు, ఫారసిస్టులు, ల్యాబ్టెక్నీషియన్లు, పలువురు ఏఎన్ఎంలు లబ్ధిపొందనున్నారు. కాంట్రాక్ట్ లో విధులు నిర్వహించే మరి కొంతమంది ఉద్యోగులను ఉమ్మడి హైకోర్టుతీర్పుమేరకు తొలగించడం జరిగింది. అనంతరం వారు హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టుకు వెళ్లడంతో వారికి అనుకూలంగా కూటమిప్రభుత్వం సుప్రీంకోర్టుకు అఫిడవిట్దాఖలు చేయడంతో దీనితో సుప్రీంకోర్టు తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించడంతో ప్రభుత్వం విధుల్లో కి తీసుకోవడం జరిగింది. అయితే ఉమ్మడి హైకోర్టు తీర్పు మేరకు మరి కొంతమంది విధుల నుండి తొలగించబడి విధుల్లో కొనసాగలేదు ,వారిని విధుల్లోకి తీసుకోవాలని వైద్య శాఖ మంత్రి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీరం రమేష్ కరుణాకర్ రెడ్డి, మస్తాన్వలి వాసుదేవ రెడ్డి,చెన్నకేశవరెడ్డి, అన్సర్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ పొంది భీమా చేయించుకోండి- సీఐ రాఘవన్

### - మీ సచివాలయ పరిధిలో పర్మిట్ల పొంది ఇసుకను తోలుకోండి. తాసిల్దార్ ఉదయ శంకర్ రాజు

### - బోరుబావులు రోడ్ల బ్రిడ్జిలకు 500 మీటర్ల దూరం లోపల ఇసుక తీయకండి. ఎస్సై వీరాంజనేయులు.



కార్యక్రమాన్ని దేశించి మాట్లాడుతున్న తాసిల్దార్ ఉదయ శంకర్ రాజ్

రొద్దం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ప్రతిఒక్క ట్రాక్టర్ డ్రైవర్ లైసెన్స్ పొంది ప్రమాద బీమా చేయించుకోవాలని ఎప్పటికప్పుడు మీ సచివాలయ పరిధిలో పర్మిట్లు తీసుకొని ఇసుకను మీ మండల పరిధిలో తోలుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవన్ డ్రైవర్ ఉద్దేశించి తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మండల వ్యాప్తంగా ట్రాక్టర్ల డ్రైవర్లతో ముఖాముఖి ఏర్పాటు చేసి తాసిల్దార్ ఉదయ శంకర్ రాజు ఎస్సై వీరాంజనేయులు డ్రైవర్లను ఉద్దేశించి తెలియజేస్తూ మైనర్లు డ్రైవింగ్ లైసెన్సు లేని వారు డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలు జరిగితే వారి కుటుంబం రోడ్డున పడుతుందని లేనికష్టాలు తెచ్చుకోవాల్సి ఉంటుందని రాత్రిపూట ఎవరు ఇసుక తోలుకూడదని ఆయా మండలాల పరిధిలోని సచివాలయంలో అధికారుల ద్వారా పర్మిషన్ తీసుకొని అవసరమైన మేరకు ఇసుక తీసుకోవాలని ఎక్కడైనా ఇసుకను నిల్వ చేస్తే వారికి 2000 రూపాయల నుండి రెండు లక్షల రూపాయల వరకు జరిమానా ఉంటుందని అధికారులు నిర్దేశించిన దగ్గర ఇసుక తీసుకోవాలని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే పెద్ద ఎత్తున నష్టపోవాల్సి ఉంటుందని జాగ్రత్తలు తెలియజేశారు అంతేకాకుండా చెరువులో మట్టి ఎవరు పడితే వారు తీసుకోకుండా ముందుగా పర్మిషన్ తీసుకొని తోలుకోవాలని లేదంటే ఎక్కడికి అక్కడ ట్రాక్టర్లను ప్రొక్లైన్లను సీజ్ చేయాల్సి ఉంటుందని తెలియజేస్తూ కర్ణాటక ప్రాంతానికి ఎవరైనా ఇసుక తీసుకెళ్తే వెంటనే మాకు సమాచారం అందించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మైనింగ్ అధికారి అమీర్ భాష పోలీస్ సిబ్బంది వలీభాష శ్రవణ్ కుమార్ లక్ష్మీ కుమార్ ట్రాక్టర్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## రొళ్ల తహసీల్దార్ గా చంద్రశేఖర్

రొళ్ల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :



తాహశిల్దార్ను సన్మానిస్తున్న రెవిన్యూ సిబ్బంది దృశ్యం

మండల తహసీల్దార్ గా చంద్రశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. రొద్దం మండలంలో రిసర్వే డిప్యూటీ తాసిల్దారుగా పనిచేస్తూ పదోన్నతి పై ఆయన బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన తాహ సిల్దార్ ఇటీవల బదిలీ అయ్యారు. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులోఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్ కు పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గిరియప్ప , సర్వేయర్ కిరణ్ కుమార్ , జయరామ్ ,వీఆర్వో లక్ష్మీ నరసింహ తదితర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో నిర్వహించబడుతున్న ఆర్ఎంపి, పిఎంపి క్లినిక్స్పై పోలీసులు ప్రత్యేక తనిఖీలు

శ్రీ సత్యసాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



ఆర్.ఎం.పి క్లినిక్లపై తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

జిల్లాలో ఆర్.ఎం.పి ,పి.ఎం.పి పేరుతో నిర్వహించబడుతున్న క్లినిక్స్పై ఈరోజు సంబంధిత మండలాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలను రెవెన్యూ మరియు వైద్య శాఖ సిబ్బందితో కలిసి సంబంధిత మండలాల ఎస్సై లు సంయుక్తంగా నిర్వహించారు.తనిఖీల సందర్భంగా క్లినిక్స్ లో అందిస్తున్న వైద్య సేవలు, రిజిస్ట్రేషన్ వివరాలు, వైద్య అర్హతలు, ఔషధాల నిల్వ, క్లినిక్లో ఉన్న సౌకర్యాలు, శుభ్రత, అత్యవసర వైద్య పరికరాలు తదితర అంశాలను పరిశీలించారు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే విధంగా అక్రమంగా వైద్యం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన క్లినిక్ నిర్వాహకులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

## భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు

### - చంద్రమౌళీశ్వరస్వామి బ్రహోత్సవాల సమీక్షా సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు



అధికారులకు సూచనలిస్తున్న గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు

ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పకడ్బంది ఏర్పాటు చేయాలని గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు ఆదేశించారు. పట్టణంలోని స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో గవిమఠంలో వెలసిన చంద్రమౌళీశ్వరస్వామి బ్రహోత్సవాలు, ప్రధానంగా రథోత్సవం రోజు చేపట్టాల్సిన ఏర్పాట్లపై గవిమఠం సహాయ కమీషనర్ మల్లికార్జున ప్రసాద్ నేతృత్వంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ 8 రోజులపాటు బ్రహ్మోత్సవాలుజరుగనున్నందున ప్రధానమైన అడ్డపల్లకీ ఉత్సవం, బసవేశ్వర వాహనోత్సవం, రథోత్సవం, లంకాదహనం కార్యక్రమాలకు అధికంగా భక్తులు వస్తారు కనుక ఆయారోజుల్లో భక్తుల సౌకర్యార్థం తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, నీడ సౌకర్యాలు కల్పించాలన్నారు. రథోత్సవం ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు రథం వెళ్లే మార్గంలో రోడ్డును చదునుచేసి దుమ్ము లేవకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రథోత్సవంలో తోపులాటలు, అగ్ని, విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్, ఎంపీడీవో రవిప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ స ఫ్రీన్, ఏఈ ఐజయ్య, ఎస్ఐ జనార్ధననాయుడు, విద్యుత్ ఏఈ గురుమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో మహమ్మద్ రఫీ, అగ్నిమాపకశాఖ అధికారి భీమలింగయ్య తదితర శాఖల అధికారులు, గవిమఠం సిబ్బంది పాల్గొన్నారు.

## దాతలు కృషితో ప్రభుత్వ బడులు బలోపేతం చేయాలి..

### విద్యాంజలి ఒక్కరోజు శిక్షణ సమావేశం..

కొత్తచెరువు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంఈఓ

గ్రామంలో ఉన్న దాతలు పూర్వ విద్యార్థులతో ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని ఎంఈఓ జయచంద్ర పేర్కొన్నారు సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన కేంద్ర విద్యా శాఖచే నిర్వహించబడుతున్న విద్యాంజలి2.0 వాలంటరీ ప్రోగ్రాము కు సంబంధించి శనివారం కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు మండలస్థాయి ఒకరోజు శిక్షణాకార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారులు జయచంద్ర, సోమశేఖర్ నాయుడులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రతిపాఠశాల నుండి ప్రధానోపాధ్యాయుడు, రిసోర్స్ పర్సన్స్, ఎన్జీవోస్ పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారులు మరియు రిసోర్స్ పర్సన్ మాట్లాడుతూ విద్యాంజలి కార్యక్రమంపై ప్రతిఒక్కరు అవగాహన పెంచుకుని సమాజంలో దాతలు, పూర్వవిద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ విద్యాంజలి 2.0 ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు సహాయం చేసేలా కృషిచేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు పోర్టల్ లో వెంటనే రిజిస్టర్ చేసుకుని పాఠశాలకున్న అవసరాలను అందులో పొందుపరచాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వెంగన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు డిసిబి సెక్రెటరీ గోపాల్, ప్రభాత్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు భారతి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఫక్రుద్దీన్, మంజులవాని ప్రధానోపాధ్యాయులు కోడపగాని పల్లి రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించారు.

## బీసీ సింహ గర్జన సభను జయప్రదం చేయండి

పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త



పోస్టర్ను విడుదల చేస్తున్న బీసీవై పార్టీ నాయకులు

భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో జరిగే బీసీ సింహ గర్జన మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ పేర్కొన్నారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామంలో బీసీవై పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ, ఈనెల 22వ తేదీ విజయవాడ గుంటూరు హైవే పక్కన నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా కల పూలే అంబేద్కర్ ప్రాంగణంలో మహాసభ భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి భారత చైతన్య యుజన పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ ఎంతో కృషి చేస్తున్నాడని మనమందరం ఆయన అడుగుజాలల్లో నడవాల్సిన సమయం ఆసన్నమైనదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా నుంచి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సోదరులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. బీసీ హక్కుల సాధన, సామాజిక న్యాయం, ఐక్యత కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభలో జిల్లాకు చెందిన ప్రజలు, యువత, సామాజిక సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర పిఎస్సి కమిటీ సభ్యులు పాల రమేష్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ చనగంటి సాంబమూర్తి, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుమ్మర గిరిబాబు, కటారి చంద్రశేఖర్ యాదవ్, రమేష్, కణంపల్లి లక్ష్మయ్య యాదవ్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గద్దెరాళ్ల తిమ్మప్పస్వామి కళ్యాణోత్సవం

గుత్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని బసినేపల్లి గ్రామంలో గుట్టపై వెలసిన శ్రీమహాలక్ష్మీ సమేత గద్దెరాళ్ల తిమ్మప్పస్వామి కళ్యాణోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సుధీంద్రనాథ్ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం గావించారు. స్వామివారిని పుష్పాలతో సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు చేశారు. తదుపరి ఆలయ కమిటీ వారు భక్తాదులకు భోజన సౌకర్యం కల్పించారు.

# లింగ వివక్షత లేని సమాజం మన ధ్యేయం

**- పి.కౌకుంట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి చందన**



అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు.వెంకటరమణ. చిత్రంలో డాక్టర్ లక్ష్మి చందన

**ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

లింగ వివక్షత లేని సమాజం మన ధ్యేయమని వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి చందన అన్నారు. మండల పరిధిలోని పెన్నహోబిళం గ్రామంలో శనివారం పి.కౌకుంట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో లింగ వివక్షణ, బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి చందన మాట్లాడుతూ నేటి సమాజంలో లింగ వివక్షత అధికమైందని తద్వారా స్త్రీల సంఖ్య గణనీయంగా తగ్గుతోందన్నారు. లింగ వివక్షణ, బాల్య వివాహాలవల్ల కలిగే అనర్థాలపై డిస్ట్రిక్ట్ లీగల సర్వీస్ అథారిటీ సైతం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ మాట్లాడుతూ బాలికలు లింగ, విద్య, పోషణ, వైద్యం, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలంటే చిన్నచూపు సరైంది కాదని మగవారే వారసులన్న మూఢ నమ్మకాలను విడనాడాలన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా నేరమని పరీక్షలు చేసినా చేయించినా, ప్రోత్సహించిన వారు పీసీ పీఎన్‌డీటీ చట్టం ప్రకారం శిక్షార్హులన్నారు. బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని టీనేజ్ గర్భం దాల్చడమే కాకుండా అనేక రకాలైన ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయన్నారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం, పెరగనిద్దాం, చదవనిద్దాం, గౌరవిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ యుగంధర్, ఆరోగ్య సహాయకుడు ప్రసాదరావు, ఎంఎల్‌హెచ్‌పీ చందన, అంగన్‌వాడీ కార్యకర్త వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు వన్నూరమ్మ, విరుపమ్మ, సువార్త పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు సమాజానికి శ్రేయస్కరం కాదు

**- పెద్దముష్టూరులో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ పావని**



పెద్దముష్టూరు గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్ పావని

**ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

బాల్య వివాహాలు సమాజానికి శ్రేయస్కరం కాదని వైద్యాధికారి డాక్టర్ పావని అన్నారు. మండల పరిధిలోని పెద్దముష్టూరు గ్రామంలో శనివారం రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ లీగల సర్వీస్ అథారిటీచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ బాల్య వివాహాలవల్ల అమ్మాయిలకు శారీరక, మానసిక, ఆర్థిక సమస్యలు, అనేక అనర్థాలు జరుగుతాయన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం బాల్య వివాహాలు ప్రోత్సహించిన వారికి లక్ష రూపాయలు జరిమానా, రెండేళ్ళు జైలు శిక్ష పడుతుందన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ ఆడ, మగ ఇద్దరూ సమానమని లింగ వివక్ష సరికాదని, టీనేజీ గర్భధారణతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుదామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్‌ఎం లోకేష్, టీడీపీ నాయకులు సుభాష్ చంద్రబోస్, పంచాయతీ కార్యదర్శి ఆషీర్‌బాబు, హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, సీహెచ్‌వో హిమబిందు, హెల్త్ అసిస్టెంట్ వెంకటేష్, ఏఎన్‌ఎం భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్‌తో రైతులకు సంకేతిక సేవలు

**- మొబైల్ ఫోన్‌తోనే రైతులు పంట నమోదు చేసుకునే వెసులుబాటు - వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ**



విలేఖరులతో మాట్లాడుతున్న ఉరవకొండ ఏడీఏ ఎస్.సత్యనారాయణ

**ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

ఇకపై రైతులే స్వయంగా తమ పంటలను నమోదు చేసుకునే అవకాశం రైతులకు అందుబాటులోకి తెచ్చే సాంకేతిక సేవలకై వ్యవసాయశాఖ నూతనంగా ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్‌ను ప్రారంభించిందని వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ రైతులు తమ స్మార్ట్ మొబైల్ ఫోన్‌లో యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకుని తద్వారా వచ్చే ఓటీపీ ద్వారా ఫార్మర్ యాప్‌ను రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ఫార్మర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా మార్కెటింగ్ సమాచారం, పంటల చీడపీడల సమాచారం, వాతావరణం, ఈ-పంట, సాగు వివరములు, భూమి వివరములు, ప్రభుత్వ సేవలు మొదలగు సమాచారాన్ని రైతులు తెలుసుకోవచ్చున్నారు. పంట నమోదు ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు రైతులు స్వయంగా పాల్గొనేలా ప్రభుత్వం నూతన వెసులుబాటు కల్పించిందన్నారు. స్వయంగా నమోదు చేసుకున్న పంట వివరాలను రైతు సేవా కేంద్ర సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి ధ్రువీకరిస్తారన్నారు. ఒకవేళ వివరాలు తప్పుగా ఉంటే గ్రీవెన్స్ ద్వారా పిర్యాదు చేసుకునే అవకాశం ఉందన్నారు. కాబట్టి స్మార్ట్ మొబైల్ ఫోన్ ఉన్న ప్రతి రైతు ఫార్మర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని సాంకేతిక సేవలు పొందలని ఏడీఏ ఎస్.సత్యనారాయణ కోరారు.

# ఒక్కో రైతుకు 2 బస్తాల చొప్పున...560 బస్తాలు యూరియా పంపిణీ

**- గోరంట్ల సొసైటీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు నబిరసూల్, గంగాధర్ చేతుల మీదుగా పంపిణీ**



యూరియా బస్తాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**గోరంట్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల సొసైటీకి 560 బస్తాలు రాగా శనివారం యూరియాను ఒక్కో రైతుకు రెండు బ్యాగులు చొప్పున పంపిణీ చేపట్టారు. గోరంట్ల మండల గ్రామాల పరిధిలోని రైతులుకు ఒక పాస్ పుస్తకానికి రెండు చొప్పున యూరియా బస్తాలను పంపిణీ చేయడం జరుగుతోంది. ఇందుకు సహకరించిన ప్రతి రైతుకు సొసైటీ అధ్యక్షులు సి.గోపాల్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నబిరసూల్, పూల గంగాధర్, సీఈఓ జగన్‌మోహన్‌రెడ్డి, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించండి

**- అవగాహన కార్యక్రమంలో యుపీఎస్ ఎస్ఐ పి.జనార్ధననాయుడు**



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ పి.జనార్ధననాయుడు

**ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

రోడ్డు నిబ ంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి.జనార్ధననాయుడు సూచించారు. మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ



హాజరైన విద్యార్థులు

పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు ఎన్ఎస్ఎస్, పోలీస్ శాఖ సంయుక్తంగా జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించగా ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి.జనార్ధననాయుడు మాట్లాడుతూ ద్విచక్రవాహనాలు నడిపే సమయంలో తప్పక హెల్మెట్‌ను, నాలుగు చక్రాల వాహనాలు నడిపే సమయంలో సీటు బెల్టును పెట్టుకోవాలని, అతివేగంగా, మొబైల్ ఫోన్లలో మాట్లాడుతూ, మద్యం సేవించి ఎట్టిపరిస్థితుల్లోనూ వాహనాలు నడపవద్దన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మొబైల్ ఫోన్లలో అనవసర యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవద్దని, ఎట్టిపరిస్థితుల్లోనూ ఓటీపీలు ఎవరికీ షేర్ చేయవద్దని సైబర్ నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెరగాలన్నారు. రోడ్డు నిబంధనలు మన భద్రత కోసమే అమలవుతున్నాయని గుర్తుంచుకొని అందుకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# గవిమఠం సహాయ కమీషనర్ జి.మల్లికార్జున ప్రసాద్‌కు సన్మానాలు

**- శుభాకాంక్షలు తెలిపిన జంగమ సంక్షేమ సంఘం, జై భీమ్ యువజన సంఘం**



గవిమఠం సహాయ కమీషనర్ జి.మల్లికార్జున ప్రసాద్‌ను సన్మానిస్తున్న జంగమ సంక్షేమ సంఘం నాయకులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

ఉరవకొండ గవిమఠ సంస్థానం సహాయ కమీషనర్ జి.మల్లికార్జున ప్రసాద్‌ను శనివారం జంగమ సంక్షేమ, జై భీమ్ యువజన సంఘాలు వేరు వేరుగా ఘనంగా సన్మానించాయి. స్థానిక గవిమఠంలో సహాయ కమీషనర్ జి.మల్లికార్జున ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయా సంఘాల



జి.మల్లికార్జున ప్రసాద్‌ను సన్మానిస్తున్న జై భీమ్ యువజన సంఘం నాయకులు

ప్రతినిధులు ఆయనకు శాలువాలుకప్పి పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంగమ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడి బండయ్య, వీరశైవ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగన్నగౌడ్, కార్యదర్శి నిరంజన్‌గౌడ్, జై భీమ్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు తమ్మన్న, అధ్యక్షులు లేపాక్షి, ఉపాధ్యక్షులు సోమశేఖర్, కార్యదర్శి రాజేష్, నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జానకి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**గోరంట్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

స్థానిక గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో భీమరాజు దేవరాజు జ్ఞాపకార్థం జానకి చారిటబుల్ ట్రస్ట్ వారిచే 30 మంది విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపిపి విద్యాధరణి, ట్రస్ట్ మెంబర్ రెడ్డిరాజు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలతి, గ్రంధాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాదానమే మహాదానం మానవసేవే మాధవసేవ అంటూ విద్యా విషయ బోధనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు ఆదినారాయణ, శ్రీనివాస్‌గుప్తా, బాషసాహెబ్, ఉపాధ్యాయులు రమేష్‌బాబు, శ్రీధర్‌రెడ్డి, గ్రంథాలయ అధికారి శ్రీధర్, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# సంఘాల సహకారం లేనిదే బ్యాంకు అభివృద్ధి జరగదు

**జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి

**పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సహకారం లేనిదే బ్యాంకు అభివృద్ధి జరగదని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని



మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయం నందు చైర్మన్ అధ్యక్షతన సింగల్ విండో అధ్యక్షులకు ఒకరోజు శిక్షణ తరగతుల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ సింగల్ విండో అధ్యక్షుల సామర్థ్యాన్ని గుర్తించి ప్రభుత్వం మనకు అవకాశం ఇచ్చిందని, సంఘాలను ముందుకు నడిపించడానికి అందరూ కృషి చేయాలన్నారు. నియమ నిబంధనల ప్రకారం సంఘాలను నడపాల్సి ఉందన్నారు. ఏపీ సిఎస్ యాక్ట్, బైలా, ఉద్యోగుల సర్వీస్ నిబంధనలు, హెచ్‌ఆర్ పాలసీలు, లోన్ పాలసీల గురించి అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మనం తీసుకునే నిర్ణయాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఇలాంటి శిక్షణా తరగతులను ఉపయోగించు కోవాలన్నారు. సొసైటీలు అభివృద్ధి చెందాలంటే గతంలో మనం ఇచ్చిన రుణాలను వసూలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దానివల్ల కొత్త రుణాలు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. నాన్ క్రెడిట్ మిషన్స్ చేసుకుంటే సొసైటీలో అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. అంతకుముందు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి రైతులకు అండగా నిలవాలని సూచించారు. చిత్తశుద్ధితో తమ బాధ్యతను నిర్వర్తించి సహకార సంఘానికి మైలురాయిగా నిలవాలని మీ పదవులకు వన్నె తీసుకురావాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో బాధ్యతతో అప్పగించిన పదవి బాధ్యతలను రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ వెంకటేష్, డిసిఓ కృష్ణ నాయక్, సీఈఓ సురేఖ రాణి, పలు సొసైటీలకు చెందిన అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పిద్దాం



ప్రభుత్వ బడిలో చేర్పించాలని ప్రచారం నిర్వహిస్తున్న యూటిఎఫ్ నాయకులు

**రామగిరి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పిద్దామని యూటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు గ్రామాలలో విస్తృతంగా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. శనివారం రామగిరిలోని కాలనీలో విద్యార్థులను చేర్పిద్దాం..ఊరి బడిని కాపాడుకుందామంటూ నినాదాలు చేస్తూ ఇళ్ల వద్దకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, ఎంఈఓలు వెంకటేశ్వర ప్రకాష్, శ్రీనివాసులు, యూటిఎఫ్ నాయకులు శివయ్య, వినయ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, కుంటిమద్ది పాఠశాల హెచ్‌ఎం అనంతపద్మనాభం తదితరులు ఇంటికి వెళ్లి రాబోవు విద్యా సంవత్సరంలో బడి బయట పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని యూటిఎఫ్ ముద్రించిన కరపత్రాలను వారికి అందించారు. ఊరి బడిని కాపాడుకోకుంటే ఆ గ్రామంలో ఉన్న పేద విద్యార్థులు ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయన్నారు. యూటిఎఫ్ చేసే ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలో ఉన్న ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలను సందర్శించి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చేలా చూడాలన్నారు.

# అవకాశాలను అందిపుచ్చుకొని ఆకాశమే హద్దుగా రాణించాలి

**- ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్**

**- సైన్సు ఫెయిర్‌లో మొదటి బహుమతి పొందిన ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌కు సన్మానం**

**ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవికుమార్

విద్యార్థినులు అవకాశాలను అందిపుచ్చుకొని ఆకాశమే హద్దుగా రాణించాలని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ వి.హెచ్.బి.షాషావలి అధ్యక్షతన శనివారం అట్టహాసంగా జరుగగా ఆయనతో పాటు ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సరస్వతి పూజ అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, హెచ్‌ఎం ఎస్.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ వి.హెచ్.బి.షాషావలి మాట్లాడుతూ ఇది పరీక్షల సమయం కాబట్టి



గణిత పాఠశాల సహాయకుడు చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

శ్రద్ధగా చదువుకొని పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులై తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా సౌత్ జోన్ సైన్సు ఫెయిర్-2026లో మొదటి స్థానంలో నిలిచిన ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల గణిత సహాయకులు ఎ.చంద్రశేఖర్‌ను శాలువాకప్పి ఘనంగా సనామనించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహర్షి వాల్మీకి సేవాదళ్ నూతన అధ్యక్షులు దాము

**వాల్మీకి కులస్తుల అభివృద్ధికి కృషిచేస్తా-దాము**



కుల పెద్దలతో నియమానక పత్రాన్ని అందుకుంటున్న మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు సోమందేపల్లి దాము

**సోమందేపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఉన్న వాల్మీకుల అభ్యున్నతికి పాటు పడి అభివృద్ధి కి కృషి చేస్తానని రాష్ట్ర మహర్షి వాల్మీకి సేవాదళ్ నూతన రాష్ట్ర అధ్యక్షులు సోమందేపల్లి దాము పేర్కొన్నారు అనంతపురం లో జరిగి నమహర్షి వాల్మీకి సేవాదల్ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, రాష్ట్ర మహర్షి వాల్మీకి సేవాదల్ యువత అధ్యక్షులు గా సోమల్లేపల్లి నేరగంటి దాము ను , ఎన్నుకున్నారు ,ఈ సందర్భంగా దాము మాట్లాడుతూ తన పై ఇంత పెద్ద బాధ్యత పెట్టి, నా పై నమ్మకం ఉంచి ఇలాంటి పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులకు, కుల సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ, వాల్మీకుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా పని చేస్తా అన్నారు పలువురు ఆయనకు కృతజ్ఞతలను అభినందనలు తెలియజేశారు.

# చిన్న చిన్న గొడవలతో కుటుంబాలు చిన్నాభిన్నం

**ఫ్యామిలీ పోలీస్ కౌన్సిలింగ్ సెంటర్తో న్యాయం**

**ధర్మవరంటౌన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

చిన్న చిన్న గొడవలతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని ఒకరినొకరు అర్థం చేసుకుంటే జీవితం సుఖంగా ఉంటుందని డీఎస్పీ హేమంత్కుమార్ తెలిపారు. పట్టణంలోని వన్ టౌన్ పోలీస్‌స్టేషన్లోని ఫ్యామిలీ పోలీస్ కౌన్సిలింగ్ సెంటర్లో పలువురు కుటుంబ సమస్యలపై శనివారం కౌన్సిలింగ్ ఇచ్చి వారి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ హేమంత్ కుమార్ మాట్లాడుతూ భార్య, భర్తల మధ్య ఉండాల్సింది ఒకరిపై ఒకరికి నమ్మకమన్నారు. దీంతోపాటు ఇద్దరి మధ్య అన్యోన్య జీవితం ఉండాలని సూచించారు. చిన్నపాటి తగాదాలను పెద్దవిగా చేస్తూ జీవితాలను నాశనం చేసుకోకూడదని సూచించారు. ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్‌స్టేషన్లలో వచ్చే కుటుంబ సమస్యలను ఈ ఫ్యామిలీ కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లో ఎస్ఐ ఉమాదేవి, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చలపతి, వైద్యులు హరి శ్రీనివాస్, న్యాయవాదులు భార్గవి, బాలసుందరి. ఐసీడీఎస్ సూపర్వైజర్ భవాని, సీనియర్ పాత్రికేయుడు రాఘవ తదితరులు కుటుంబ సమస్యలపై కౌన్సిలింగ్ ఇచ్చారు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు-ఎంపీడీఓ జిలానిభాషా

**శెట్టూరు, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త**



బోర్లను మరమ్మత్తులు చేస్తున్న దృశ్యం

వేసవికాలంలో తాగు నీటి ఎద్దడిని నివారించడానికి,మరమ్మతులకు గురైన చేతి పంపులను(బోర్లను)బాగు చేయడానికి ప్రభుత్వం "క్రాస్ ప్రోగ్రాం"కార్యక్రమచే పట్టడం జరిగింది అందులో భాగంగా శనివారం ములకలేడు,రంగయ్య పాళ్యం, గ్రామాలలోచేతి పంపు (బోర్లు)మరమ్మత్తు పనులు చేపట్టిందని, ఎంపీడీఓ జిలాని భాషా,ఆర్డబ్ల్యూ యస్,ఇంజనీర్ సురేంద్రలు తెలిపారు. ఈ సందర్బంగా శాసన సభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాలతో మండలంలోఎక్కడకూడా తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీఓ జిలానిభాషా తెలిపారు. అంతేకాకుండా మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయితీలలో నిరుపయోగంగాఉన్న చేతిపంపులను(బోర్ల)ను మరమ్మతులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# నలుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**లేపాక్షి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని నలుగురు లబ్ధిదారులకు హిందూపురం ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం పంపిణీ చేశారు. 4,35,397 రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శిలు వీరయ్య, బాలాజీ, లేపాక్షి మండల కన్వీనర్ అభిలాష్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిఏ వీరయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో వ్యాధి బారిన పడి ఆసుపత్రిలో ఖర్చు చేసుకున్న మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు చేయించారన్నారు. ఈ నిధులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కోడిపల్లి ఎంపిటిఇ గంగాధర్, సీనియర్ నాయకుడు మారుతిప్రసాద్, సిటీ ఆంజనేయులు, గలిబిపల్లి శివశంకర్, డైరీ శ్రీరామప్ప, నరసింహమూర్తి, నాగరాజు, సతీష్, లక్ష్మినారాయణ, సాలెహ, అశోక్, నందీష్, సిద్ధప్ప, పాల్గొన్నారు.

# తాసిల్దార్ మధుసూదన్ నాయక్ ను సన్మానించిన టిడిపి నేతలు

**టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో సత్కారం**

**గోరంట్ల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**



తాసిల్దార్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గోరంట్ల మండల తాసిల్దార్ మధు సూదన్ నాయక్ ని మర్యాదపూర్వ కంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా శనివారం మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వినర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో పూల మాలలు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కన్వీనర్ బాలకృష్ణ చౌదరి మాట్లాడుతూ. ప్రజాసమస్యలు తీర్చడంలో ముందుండి ప్రజలు మన్ననలు పొందాలని కోరడం జరిగింది,ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి,టిడిపి జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగే నాయక్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ రవినాయక్, శ్రీనివాసులు,5మ్యాన్ కమిటీ మెంబర్ గంగాధర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు దైవంగం శ్రీనివాసులు, రవీంద్రనాయక్, హుసేన్, కురుబ మల్లికార్జున, పసుపులేటి శ్రీనివాసులు, నిమ్మల కృష్ణమూర్తి, మల్లాపల్లి వెంకటరెడ్డి, సుభహన్ తదితరులు పాల్గొన్నారు.

